
# పెళ్ళిచూపులు

నందం రామారావు



రంగరాజు కోటీశ్వరుడు కాకపోయినా నలభై లక్షలకు అధిపతి. ఆయనకు ఒక్కతే కూతురు రాణి... రాణి, రాణిలానే వుంటుంది. ఇప్పుడా రాణికి ఇరవై సంవత్సరాలు నిండాయి.



అందగత్తైన తన కూతురికి ఒక గొప్ప సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలని రంగరాజు ఆలోచన. ఆయన తదనంతరం ఆ ఆస్థి అంత రాణికే చెందుతుంది. అంచేత, రాణిని చేసుకుంటే అందంతో పాటు, ఐశ్వర్యం కూడా వస్తుందని అనేకమంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేయసాగారు.

నూరు అబద్ధాలాడి ఒక పెళ్ళి చెయ్యమన్నారు పెద్దలు. ఇందులో ఎంత నిజం వుందో తెలియదు గానీ ఒక్క అబద్ధం బైటపడినా పెళ్ళి ప్రయత్నాలు గోవిందా!

రంగరాజు తన కూతురికి చాలా సంబంధాలు చూశాడు. ఐతే, ఆయనకు ఏ ఒక్కటీ నచ్చలేదు!

ఈ రోజు బందర్లో మంచి సంబంధం వున్నదంటే పెళ్ళి కొడుకుని చూడ్డానికి మధ్యవర్తితో బయలుదేరాడు.

వరుడు పెద్దడాక్టరు.అమెరికాలో రెండేళ్ళ ట్రైనింగై స్వదేశానికి నాలుగు రోజుల క్రితం తిరిగొచ్చాడు. ఆ సంబంధం విని, తన ఆలోచనలకు అన్నివిధాలా సరిపడిన సంబంధమని వీలైతే ఖాయం చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు రంగరాజు.

పెళ్ళికొడుకుని, చూడ్డం జరిగింది. ఎంత కట్నమిచ్చినా సరే ఈ వరుణ్నే స్థిరపరచాలని మనస్సులో ధృవపరుచుకున్నాడు.

పెళ్ళిచూపులన్న తర్వాత నాలుగు మాటలూ, రెండు సార్లు కాఫీలూ, పలుసార్లు నవ్వుకోవడం వుంటేనే అది రక్తికడుతుంది.

"అబ్బాయ్ ఏం చదివాడండీ" అన్నాడు రంగరాజు.

యం. యస్. చేసి హార్ట్‌లో రెండు సంవత్సరాలు అమెరికాలో శిక్షణ పొందాడండి" పెళ్ళికొడుకు తండ్రి.

"పెళ్ళయిన తర్వాత ఇక్కడే వుంటాడా? అమెరికా వెడతాడా?"

"వాడిష్టమండి.... వాడేం చేసిన మా అభ్యంతరం ఏం లేదు."

"మరి, అబ్బాయ్ హాబీలు ఏంటో?" కుతూహలంగా అడిగాడు రంగరాజు.

"అన్నయ్యగారూ! మా అబ్బాయ్ గురించి చెప్పుకోకూడదు గానీ కనీసం కాఫీ కూడా త్రాగడు. వక్కపొడి అంతకంటే వేసుకోడు." వరుడు తల్లి మాటలు.

ప్రొద్దుటే లేస్తాడు. తొమ్మిది గంటలకు హాయిగా భోజనం చేస్తాడు. సిగరెట్లు తాగనే త్రాగడు. కిళ్ళీ సరేసరి. దగ్గరకే రానివ్వడు."

"ఐతే అన్నీ మంచి లక్షణాలే" సంతోషంగా అన్నాడు రంగరాజు.

"అవునండి. సినిమాలు చూసి ఎరగడు. ఎప్పుడో ఇంటర్మీడియట్ పాసయి గోల చేస్తే యం. టి. రామారావు సినిమాకి పంపాను. అంతే, ఆ తర్వాత మళ్ళా సినిమాలు చూసి ఎరగడు."

"రంగరాజుగారూ! ఈ సంబంధం గురించి మీరు మరో ఆలోచన పెట్టుకోకండి. మిగతా విషయాలు మాట్లాడుకుంటే చాలు. మీ అమ్మాయి మహాలక్ష్మిలా సుఖపడుతుంది. ముందీ సంబంధం ఖాయపర్చుకోండి." మధ్యవర్తి తొందర.

"అన్నీ బాగానే వున్నాయండి. మీ అబ్బాయికి ఏ ఆర్ట్‌లో నైనా ప్రవేశం వుందా!"

"ఆర్ట్‌లో ప్రవేశం హార్ట్‌కి మంచిది కాదండి. అందుకే మా అబ్బాయిని వాటి జోలికి పోనివ్వలేదు. అంతెందుకు రెండు సంవత్సరాలు అమెరికాలో వున్నదా•ఒక్కసారి కూడా మా వాడు విస్కీ తాగి ఎరుగడు." గర్వంగా అన్నాడు తండ్రి.

"పోనీ బ్రాందీ త్రాగుతాడా?" అంటూ పకపకా నవ్వాడు రంగరాజు.

ఆ మాటకి పెళ్ళి కొడుకుతో పాటు అందరూ నవ్వారు!

"అటువంటి అలవాట్లు మా ఇంటావంటా లేవండి" అంది తల్లి.

ఏదో సామెతలా –"మా అబ్బాయికి ఏ అలవాటూ లేదండి. ఎప్పుడైనా సరదా పది పేకాట కెళ్ళి గెలిస్తే కాస్త తాగుతాడు, ఆ తర్వాత భోజనం, కిళ్ళీ ఆపై ఆత వాసన....." ఇలా వుండదు గదా ఈ వ్యవహారం" అని అనుకున్నాడు మనస్సులో రంగరాజు! ఐతే, తనక్కాబోయే అల్లుడికి కొన్ని సరదాలైనా వుండాలని ఆయన అభిప్రాయం.

"చూడండి! మీ సాంప్రదాయం, మీ అబ్బాయి పెంపకం అన్నీ బాగానే వున్నాయి. మీ అబ్బాయి ఒక పెద్ద డాక్టరై వుండి ఏ అలవాట్లూ లేకుండా ఈ రోజుల్లో వుండడం గొప్ప విషయమే. ఐతే, ఏ అలవాట్లు లేని అల్లుడు నాకొద్దు. కనీసం, పెళ్ళాన్ని సినిమాకో, షికారుకో, షాపింగ్‌కో తీసుకెళ్ళి సుఖపెట్టని మీ 'హార్ట్' స్పెషలిస్ట్ డాక్టరబ్బాయి మాకొద్దు" అని రంగరాజు కుర్చీలోంచి లేచాడు.

రంగరాజు అన్న మాటలేవిటో ముందుగా అర్థంగాక, అర్థమైన తర్వాత హార్ట్ ఎటాక్ వచ్చిన మనిషిలా ఒక్కొక్కరే కుర్చీల్లో కూలబడిపోయారు! □

వూరుకున్నాను. కాని నా మౌనాన్ని మీ రంగీకారంగా తీసుకున్నారు. ఆడదంటే "ఆడేది" అనుకుంటున్నారేమో. మీ మగాళ్లను ఎలాపడితే అలా ఆడించేదని గుర్తుంచుకోండి. స్పందన్ని రానివ్వండి మీ పని చెబుతాను. చుట్టం చూపుగా వచ్చిన ఆడపిల్ల మీదే మీరు చెయ్యి వేశారంటే ఇంటా బయటా కూడా ప్రతిరోజూ దాని కెంత ద్రోహం చేస్తున్నారో నేనర్థం చేసుకో గలను."

నాకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఆడపిల్లల విషయంలో ఇంతవరకు నా స్కోరు ఫిఫ్టీ నాటవుట్. ఈ వందన ధర్మమా అని క్లీన్ బౌల్డ్ అయిపోయాను. ఇప్పుడీ సంగతి మా ఆవిడకి తెలిస్తే.... నా నవనాడులూ క్రుంగి పోయాయి.

"వందనా.... ప్లీజ్! జరిగిందేదో జరిగి పోయింది. స్పందనతో ఈ సంగతి చెప్పద్దు" అంటూ అతి కష్టం మీద ఆమెతో చెప్పి నా గదిలో కెళ్లి తలుపు దగ్గరగా వేసుకొని బట్టలూడదీసి తువ్వాలు కట్టుకుని బాత్ రూంలో కెళ్లి షవర్ తిప్పి, ఆ చల్లటి నీళ్ల కింద నిలబడ్డాను.

* * * *

బాత్ రూం లోంచి ఎంత సేపటికి బయటి కొచ్చానో నాకే తెలీదు. మా ఆవిడ గొంతు పెద్దగా వినిపిస్తోంది.

"వందనా! మా ఆయన గురించి నువ్వేమి చెప్పక్కర్లేదు. దేవుడనే వాడెలా వుంటాడో నాకు తెలీదు. కాని అతగాడు వుంటే గింటే మా ఆయన కంటే గొప్పగా వుంటాడని, ఇంతకన్నా గొప్ప మనసుంటుందని నేననుకోను. పాతికేళ్లొచ్చినా నీకు పెళ్లి కాకపోవడంతో నువ్వే మా ఆయన మీద మోజు పడుంటావు. అది కుదరక పోయేసరికి మా ఇద్దరి మధ్యా కలతలు పెడదామను కున్నావా మహాతల్లీ, వెళ్లు, వెళ్లు.... వచ్చిన దారినే వెళ్లు. ఇంకెప్పుడూ మా ఇంటికి రాకు" అంటూ వందన పెట్టి ఆమె ముఖం మీద గిరాటు వేసింది. నేను గదిలో డ్రస్ చేసుకుంటూ జరుగుతున్నదో కంట కనిపెడు తున్నాను. వందన మారు మాటాడకుండా పెట్టి తీసుకొని బయట కెళ్లి పోయింది. వెంటనే శబ్దం చేస్తూ తలుపేసేసింది మా ఆవిడ.

మా ఆవిణ్నెలా పొగడాలో నాకు తెలీలేదు. నా మీద దానికున్న నమ్మకం హిమాలయ శిఖరం కన్నా ఎత్తుగా కనిపించింది. నేను నెమ్మదిగా ఆమె దగ్గర కెళ్లి –

"థాంక్యూ స్పందనా.... థాంక్యూ వెరిమచ్. మనిద్దరినీ ఎవరూ వేరు చేయలేరు" అన్నాను. నా చెయ్యి ఆమె వంటి మీద పడగానే తేళ్ళూ– జెర్రులూ పాకినట్టు తోసి అవతల పారేసి–

"ఎందుకండీ థాంక్సు.... మీ వెధవ బుద్ధిని సమర్థించుకు వచ్చాననా? చిన్న నాటి స్నేహితురాలిని మీ వల్ల పోగొట్టు కొన్నాననా? పని మనిషితో కూడా మీరు కక్కుర్తి పడుతున్నారని తెలిసి కూడా నేను నోరు మూసుకొన్నాననా? చుట్టపు చూపుగా వచ్చిన స్నేహితురాలి మీద అత్యాచారం చేయబోయారని తెలిసి కూడా మిమ్మల్నే సమర్థించాననా? ఏం చెయ్యమంటారండీ... చదువు, అందం, వినయం, విధేయత వుండీ కూడా కట్నం ఇస్తేగాని పెళ్లిగాని ఈ సువిశాల పవిత్ర ఆధ్యాత్మిక భారత దేశంలో ఆడదిగా పుట్టడమే గదండీ నేను చేసిన నేరం? ఏవండీ, భర్త అంటే "భరించేవాడు" అని అర్థం చెబుతారు. కాని మీలాటి భర్తల్ని భరించేది నాలాటి భార్యలే నండీ!" అంటూ నెత్తీ, నోరు కొట్టుకోసాగింది స్పందన.

"నాలో కనీసం వీసమెత్తు నిజాయతీ వుంటే ఇంకెప్పుడూ నా భార్యకు ద్రోహం చేయకూడదు" అనుకున్నాను. □

